డీఎస్పీకి ప్రశంసాపత్రం

ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకుంటున్న డీఎస్పీ చంద్రభాను

ఇల్లెందు, ఏప్రిల్ 16: జిల్లా స్థాయి నేర సమీక్ష సమావేశంలో ఇల్లెందు డీఎస్పీ చంద్రభానుకు ఎస్పీ రోహిత్ రాజ్ ప్రశంస సాపత్రం బుధవారం అందజేశారు. మార్చి నెలలో విధుల పట్ల అంకితభావంతో పని చేసి ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు డీఎస్పీ చంద్రభానుకు ప్రశంసాపత్రం అంద జేసి అభినందించారు.

బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం..

మాజీ ఎమ్మెల్యే మెచ్చా

అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 16: మండల పరిధిలోని పాలగుంపులోని ఇటీవల అగ్ని ప్రమాదానికి గురైన కుటుంబాలకు అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి మెచ్చా నాగేశ్వర రావు అన్నారు. బుధవారం ఆయన బాధితు లకు బియ్యం, దుప్పట్లు, వంట సామగ్రి, నిత్యావసర సరుకులను బీఆర్ఎస్ నాయ కులు పండా రాజుతో కలిసి అందజేశారు. పాస్టర్లు 2 ఇనుప మంచాలను అందించగా మెచ్చా పంపిణీ చేశారు. అనంతరం సున్నం బట్టి గ్రామంలో సమ్మక్క సారలమ్మను దర్శించి పూజలు చేశారు. పాకలగూడెంలో మునగతోట ఇటీవల గాలిదుమ్ముకు చెట్లు విరి

అగ్ని ప్రమాద బాధితులకు సామగ్రి పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు

గిపడగా మెచ్చా పరిశీలించారు. కె.మోహన్ రెడ్డి, జల్లిపల్లి శ్రీరామూర్తి, బరగడ కృష్ణ, సంకా ప్రసాద్, యూఎస్ ప్రకాశరావు, బిర్రం వెంకటేశ్వరరావు, తాడేపల్లి రవి, వెంక న్నబాబు, పండా రాజు, తాండ్ర యుగంధర్, మిండా శ్రీను, సత్యనారాయణ, రాజులు, కుర్రం కన్నయ్య, నరేష్, చంద్రం, కాకా చంద్రం పాల్గొన్నారు.

చదువులో నిర్లక్ష్యం వహించరాదు : కలెక్టర్ జితేశ్ వి పాటిల్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ జితేశ్ వి పాటిల్

పాల్వంచ రూరల్, ఏప్రిల్ 16 : విద్యార్థులు చదువు విషయంలో కష్టపడితేనే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చు నని కలెక్టర్ జితేశ్ వి.పాటిల్ అన్నారు. బుధవారం పాల్వంచ మండలంలోని లక్ష్మీదేవిపల్లి(ఎస్) ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం మొదటి సెమిస్టర్ ఫలితాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ డిగ్రీ విద్యార్థులు మూడు సంవత్సరాలు కష్టపడితే రానున్న 30 సంవత్స రాలు సంతోషంగా ఉండవచ్చునని, కానీ ఈ మూడేళ్లు ఎంజాయ్ చేస్తే వచ్చే 30యేండ్లు కష్టపడాల్సి వస్తుంద న్నారు. కళాశాలలో ఉన్న లైబ్రరీ, ల్యాబ్ తదితర సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని, అధ్యాపకుల సహకా రంతో పరీక్షల్లో మంచి మార్కులు సాధించి కళాశాల, తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలని, చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని సూచించారు. విజయాల సాధనలో కళాశాల అధ్యాపకుల కృషిని ఆయన ప్రశంసిం చారు. కళాశాల అటానమస్ హోదా పొందిన తర్వాత మొదటిసారి పరీక్షలు నిర్వహించి సకాలంలో మూల్యాం కనం చేసి కలెక్టర్ చేతుల మీదుగా ఫలితాలు విడుదల చేయడం సంతోషంగా ఉందని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పద్మ అన్నారు. కార్యక్రమంలో ఇల్లెందు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చిన్నప్పయ్య, ఎగ్జామినేషన్ కంట్రోలర్ వేముల కామేశ్వరావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జె.మాధవి, ఇతర అధ్యాపకులు అరుణకుమారి, కొండల్‌రావు, విజయప్ర సాద్, స్వరూపారాణి, పోట్లపుప్పు శ్రీనివాసరావు, పారెల్లి శ్రీనివాస్, కోటగిరి రాంబాబు, ఎన్.శ్రీదేవి, లీల, దీపిక విమల, కావ్య, కరీమా, పర్వీన్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే 'జారే'కు నిరసన సెగ

సొంత పార్టీ కార్యకర్తలే నిలదీసిన వైనం

దాడి చేసిన వారికి కొమ్ము కాస్తున్నారని ఆరోపణ

రాజోలి ప్రశ్నిస్తుండడంతో వెళ్లిపోతున్న ఎమ్మెల్యే ఆదినారాయణ

చంద్రుగొండ, ఏప్రిల్ 16 : చంద్రు గొండ మండలంలో ఎమ్మెల్యే జారే ఆదినా రాయణకు సొంత పార్టీ కార్యకర్తల నుంచే నిరసన సెగ తగిలింది. తమపై దాడి చేసిన వారికి కొమ్ము కాస్తున్నారని ఆరోపిస్తూ కార్యకర్తలు నిలదీసిన ఘటన బుధవారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. ఇందిరమ్మ బడిబాట కార్యక్రమంలో పాల్గొ నేందుకు మహ్మద్‌నగర్ గ్రామానికి వెళ్లిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణను సొంత పార్టీ కార్యకర్తలు రాజోలి, హుస్సేన్‌లు నిలదీ శారు. నెల రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీలోని కొందరు వ్యక్తులు తనపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారని రాజోలి తెలిపారు. అయినా దాడి చేసిన వారిపై ఎలాంటి చర్యలు తీసు కోలేదని, తనతోపాటు తన కుటుంబ సభ్యులను అక్రమ కేసులో ఇరికించారని ఎమ్మె ల్యేను ప్రశ్నించారు. దీంతో అక్కడే ఉన్న ఏఎస్సై పాపయ్య వారిని అడ్డుకోగా.. బాధితులు ఆయనపై సైతం విరుచుకుపడ్డారు. పోలీసులు లంచాలు తీసుకొని తమపై అన్యాయంగా కేసులు పెట్టారని ఆరోపించారు. దీంతో వారిని పోలీసులు బలవంతంగా అక్కడి నుంచి నెట్టివేయడంతో ఎమ్మెల్యే వెళ్లిపోయారు. ఎమ్మెల్యే దత్తత గ్రామమైన మహ్మద్‌నగర్‌లో నెలకొన్న గందరగోళం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

ఎదురుకాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృతి

కొత్తగూడెం ప్రగతి మైదాన్, ఏప్రిల్ 16 : భద్రతా దళాలు, మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ఇద్దరు మావోయిస్టు నాయకులు మృతిచెందారు. ఈ ఘటన ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం కొండగావ్ జిల్లాలో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన వివ రాలను బస్తర్ రేంజ్ ఐజీ సుందర్‌రాజ్ పాటిలింగం బుధవారం మీడియాకు వెల్లడిం చారు. కొండగావ్ జిల్లా సరిహద్దు కిలమ్-బూర్గుమ్ అడవుల్లో మావోయిస్టులపై పోలీసులు మంగళవారం సాయంత్రం సెర్చింగ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ క్రమంలో మావోయిస్టులు తారసపడి జవాన్లపైకి కాల్పులు జరిపారు. వెంటనే అప్రమ త్తమైన జవాన్లు ఎదురుకాల్పులకు దిగడంతో ఇద్దరు మావోయిస్టులు మృతిచెందారు. వారి మృతదేహాలతోపాటు ఏకే-47 రైఫిల్, ఇతర ఆయుధ వస్తు, సామగ్రిని జవాన్లు స్వాధీనం చేసుకున్నారు. మృతిచెందిన వారిలో మోస్ట్ వాంటెడ్ తూర్పు బస్తర్ డివిజన్ కమాండర్, డీవీసీఎం హల్దార్ కశ్యప్, ఏరియా కమిటీ సభ్యుడు రామె ఉన్నట్లు ఐజీ వెల్లడించారు.

సింగరేణి విశ్వవ్యాప్త విస్తరణకు నైనీ గని తొలిమెట్టు

ఒడిశాలో సింగరేణి గని ఏర్పాటు

వర్చువల్ విధానంలో ప్రారంభించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

వర్చువల్ విధానంలో ప్రారంభించి మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

కొత్తగూడెం సింగరేణి, ఏప్రిల్ 16 : సింగరేణి సంస్థ తన 136 సంవత్సరాల సుదీర్ఘ చరిత్రలో తొలిసారిగా ఇతర రాష్ట్రంలో బొగ్గు గనిని ప్రారంభించుకోవడం ఒక సువర్ణ అధ్యాయమని, ఒడిశా రాష్ట్రంలో నైనీ గని ప్రారం భంతో సింగరేణి తన విశ్వ వ్యాప్త విస్తరణకు శ్రీకారం చుట్టిందని రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం మహాత్మా జ్యోతిరావుపూలే ప్రజా భవన్ నుంచి ఒడిశా రాష్ట్రంలో సింగరేణి చేపట్టిన నైనీ బొగ్గు బ్లాక్‌ను ఆయన వర్చువ ల్‌గా ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు. ఒడిశాలో గని ప్రారంభించడం సింగరేణి సంస్థకే కాకుండా యావత్తు తెలంగాణ రాష్ట్రానికి ఒక ఆనందకరమైన సందర్భం అన్నారు. కార్యక్రమంలో సింగరేణి సీఎండీ బలరాంనాయక్, ట్రాన్స్‌కో సీఎండీ కృష్ణ భాస్కర్, ఓఎస్డీ సురేందర్‌రెడ్డి, సింగరేణి ఈడీ ఎస్‌డీఎం సుభాని, డైరెక్టర్లు ఎల్‌వీ సూర్యానారాయణ, వెంకటేశ్వర్లు, నైనీ జీఎం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
టెలికాలర్స్ కావలెను
★ప్రముఖ ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీ నందు పనిచేయుటకు మంచి వాక్ చాతుర్యం కలిగిన మహిళ టెలికాలర్ కావలెను. జీతం :10,000/- నుండి 20,000/- వరకు ఇవ్వబడును. సంప్ర|| 829752 9999
KMM

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ఐటీడీఏ ఏపీవో డేవిడ్‌రాజు

అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 16: కొండరెడ్ల యువతి, యువ కులు ఉపాధి పథకాలను సద్విని యోగం చేసుకోవాలని ఐటీడీఏ ఏపీవో డేవిడ్‌రాజు అన్నారు. మండ లంలోని కన్నాయిగూడెం పంచా యతీ గోగులపూడి గ్రామంలో బుధ వారం ఏర్పాటు చేసిన సమావే శంలో ఆయన మాట్లాడారు. కొండ రెడ్ల జీవనోపాధి మెరుగుపర్చడం, విద్య, నిరుద్యోగులకు ఉపాధి కల్ప నకు ఐటీడీఏ ప్రత్యేకంగా నిధులు సమకూర్చిందన్నారు. కార్యక్ర మంలో ఉద్యానవన ఏడీ ఉదయ్‌కు మార్, కొండరెడ్ల ప్రత్యేక అధికారి నరేష్, పవర్ ఏడీ వేణు, జేడీఏ హరి, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, ఎంపీవో ప్రసాద్ పాల్గొన్నారు.

'ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలి'

పాల్వంచ, ఏప్రిల్ 16 : పట్టణంలోని ప్రజలు, వ్యాపార స్తులు 120 మైక్రోన్ల కంటే తక్కువ మందం ఉన్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని వెంటనే నిషేధించాలని, లేదంటే కఠినచర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ సుజాత బుధవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. ప్లాస్టిక్ కవర్లను వాడినా, విక్రయించినా రూ.వెయ్యి నుంచి రూ.25 వేలు జరి మానా విధిస్తామని పేర్కొన్నారు. వీటికి ప్రత్యామ్నాయంగా గుండ సంచులు, పేపర్ సంచులు, విస్తరాకులు లేదా అరటి ఆకులు, స్టీల్ బాక్సులు, పేపర్ గ్లాసులు మాత్రమే వాడాలని చెప్పారు.

'రైతుల అభ్యంతరాలను పరిగణలోకి తీసుకుంటాం'

చంద్రుగొండ, ఏప్రిల్ 16: సీతారామ ప్రాజెక్టు మెయిన్ కాలువ నుంచి పంట కాలువల నిర్మాణం కోసం భూసేకర ణపై రైతుల అభ్యంతరాలు, అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుంటామని సీతారామ ప్రాజెక్టు (లిఫ్టు ఇరిగేషన్) స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కార్తీక్ స్పష్టం చేశారు. బుధవారం చంద్రుగొండ, మద్దుకూరు, తిప్పనపల్లి పంచాయతీ కార్యా లయల్లో జరిగిన గ్రామసభల్లో ఆయన ప్రసంగించారు. చంద్రుగొండ మండలంలో పంట కాలువల నిర్మాణం కోసం 547-07 ఎకరాల భూసేకరణ చేయాల్సి ఉందన్నారు. సభల్లో సీతారామ ప్రాజెక్టు ఇరిగేషన్ డీఈ వెంకటేశ్వరరావు, జీపీ సెక్రెటరీ రాజేందర్, మాజీ జడ్పీటీసీ కొణకండ్ల వెంకట రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

ఈవోపై దాడిచేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

భద్రాచలం, ఏప్రిల్ 16: భద్రాచలం పంచాయతీ కార్యా దర్శి శ్రీనివాస్‌పై బౌతిక దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని భద్రాచలం సీపీఐ నాయకులు మారెడ్డి శివాజీ డిమాండ్ చేశారు. భద్రాచలంలో బుధవారం జరిగిన సమా వేశంలో ఆయన మాట్లాడుతూ.. పుట్‌పాత్‌పై నిరుపేదల పేరుతో ఆక్రమించి బడాబాబులు అద్దెలకిచ్చి లక్షల రూపా యలు ఆర్జిస్తున్నారని, అటువంటి వారిపై చర్యలు తక్షణమే జిల్లా అధికార యంత్రాంగం దృష్టి సారించి చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలోపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అధికారులపై దాడి సమంజసం కాదు : టీఎన్‌జీవోస్

పంచాయతీ ఈవో శ్రీనివాస్‌పై, సిబ్బందిపై దాడి సమం జసం కాదని, దాడికి కారకులైన వారిని కఠినంగా శిక్షించా లని టీఎన్‌జీవోస్ అధ్యక్ష, కార్యదర్శులు డెక్కా నర్సింహా రావు, గగ్గూరి బాలకృష్ణ అన్నారు. సిబ్బందిపై దాడిని ఖండించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు.

ఉత్పత్తి, ఉత్పాదకతను సకాలంలో పూర్తిచేయాలి

ఇల్లెందు రూరల్, ఏప్రిల్ 16 : ఉత్పత్తి, ఉత్పాదకతను సకాలంలో పూర్తి చేయాలని ఇల్లెందు ఏరియా జీఎం కృష్ణయ్య అన్నారు. బుధవారం వైసీవోఏ క్లబ్‌లో జేకే ఓసీ, కోయగూడెం, నూతన జేకే ఓసీల్లో నిర్వహిస్తున్న పనులకు సంబంధించి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిం చారు. అనంతరం పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎస్‌వోటూజీఎం రామస్వామి, అధికా రులు గిరిధర్‌రావు, నర్సింహారాజు, గోవిందరావు, కృష్ణమో హన్, జీవీ మోహన్‌రావు, రవికుమార్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

పాల్వంచ రూరల్, ఏప్రిల్ 16 : మండలంలోని రెడ్డిగూ డెంలో బుధవారం ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభ మైంది. కో ఆపరేటివ్ ఆధ్వర్యంలో నడిచే ఈ ధాన్యం కొను గోలు కేంద్రాన్ని స్థానిక రైతులు ప్రారంభించారు. మొదటి రోజు 400 బస్తాలను కాంటా వేసారు. కార్యక్రమంలో సింగం భిక్షం, సింగం రామ్మూర్తి, తిమ్మారెడ్డి నారాయణరెడ్డి, సామా జనార్దన్ రెడ్డి, సెంటర్ ఇన్‌చార్జి కాటం మోహన్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

కొత్తగూడెం ప్రగతిమైదాన్, ఏప్రిల్ 16 : వేసవికాలం సమీపించిన నేపథ్యంలో ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండా లని కొత్తగూడెం ఫైర్ అధికారి జి.పుల్లయ్య అన్నారు. అగ్ని మాపక వారోత్సవాల్లో భాగంగా బుధవారం కొత్తగూడెం పట్టణంలోని పలు అపార్ట్మెంట్స్‌లో ఫైర్ అధికారులు, సిబ్బంది మాక్ డ్రిల్స్ నిర్వహించి, ప్రజలకు అవగాహన కల్పించారు. గ్యాస్ సిలిండర్ వల్ల ఏర్పడే ప్రమాదాలను సునాయసంగా ఎలా తప్పించవచ్చు, వేసవిలో సంభవించే అగ్ని ప్రమాదాలను ముందస్తుగా ఎలా నివారించవచ్చనే విషయాలపై ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో కొత్త గూడెం ఫైర్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

జూలూరుపాడు, ఏప్రిల్ 16 : మూడు నెలలుగా నిలిచి పోయిన ఫీల్డ్ అసిస్టెంట్ల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లిం చాలని కోరుతూ ఆ సంఘం నాయకులు తహసీల్దార్ హిమ బిందు, ఎంపీడీవో కరుణాకర్‌రెడ్డికి బుధవారం వారి కార్యా లయాల్లో వినతిపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం ఫీల్డ్ అసి స్టెంట్లకు ఉద్యోగభద్రత, హెల్త్‌కార్డులు, పేస్కేల్ అందజేయా లని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు మూడు రమేష్, రవి, భద్రం, హరికిషన్, బాల్యా, నాగమణి, నగేష్, జగదీష్, షరీఫ్ పాల్గొన్నారు.

ప్రచార కరపత్రం ఆవిష్కరణ

కొత్తగూడెం గణేష్ టెంపుల్, ఏప్రిల్ 16 : మున్సిపాలిటీ పరిధిలోని రామవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రచార కర పత్రికను డీఈవో వెంకటేశ్వరచారి బుధవారం ఆ పాఠశా లలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ హైస్కూల్‌లో సాధిస్తున్న ప్రగతిని ప్రశంసించారు. గత పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో 96శాతం ఫలితాల సాధన, గుణాత్మక బోధన, దాదాపు అన్ని ప్రభుత్వ పథకా లను సమర్థవంతంగా పాఠశాలలో కచ్చితంగా నిర్వహిం చడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా పాఠశాల నిర్వహించడం అభినందనీయమన్నారు. హెచ్ఎం, ఎంఈవో ప్రభుదయాల్ పాల్గొన్నారు.

తునికాకు ధరలు పెంచాలి

పాల్వంచ, ఏప్రిల్ 16 : జిల్లాలో అటవీప్రాంతాల అంతటా తునికాకు సేకరణకు ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని, 50 తునికాకుల కట్టకు ఐదు రూపాయలు ధర పెంచాలని, గత పెండింగ్‌లో ఉన్న బోనస్‌ను వెంటనే కార్మి కులకు ఇవ్వాలని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ పార్టీ జిల్లా కార్య వర్గ సభ్యుడు నూపా భాస్కర్, కల్లూరి కిషోర్ డిమాండ్ చేశారు. బుధవారం పాల్వంచ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి వినతిపత్రాన్ని అందించారు. తుని కాకు కార్మికులకు బీమా సౌకర్యం కల్పించాలని, కల్లాల్లో మంచినీరు, వైద్య సదుపాయం కల్పించాలని, కల్లాల్లో జరిగే ఇతర పనులకు గతం మీద 25శాతం అదనంగా రేట్లు పెంచి ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో రాయల వెంకటేశ్వర రావు, కుంజా భాస్కర్, వేల్పుల రమేష్, కారం యర్రయ్య, కీసరి కాంతారావు పాల్గొన్నారు.

తల్లి ఆరోగ్యంగా ఉంటేనే బిడ్డకు పోషకాలు

పాల్వంచ, ఏప్రిల్ 16 : తల్లులు ఆరోగ్యంగా ఉంటేనే బిడ్డ లకు పోషకాలు అందుతాయని ఐసీడీఎస్ సీడీపీవో లక్ష్మీప్ర సన్న అన్నారు. పోషన పక్వాడలో భాగంగా బుధవారం పాల్వంచ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని షిరిడీ సాయినగ ర్‌లో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. వెయ్యిరో జుల ప్రాముఖ్యత, చిరుధాన్యాల ప్రయోజనాలు, గర్భి ణులు, బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోషకాహారం గురించి తెలియజేశారు. ఐసీడీఎస్ కల్యాణి, అంగన్‌వాడీ టీచర్లు, పాఠశాల హెచ్ఎం, హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.

టాలెంట్ సెర్చ్‌లో విద్యార్థుల ప్రతిభ

పాల్వంచ, ఏప్రిల్ 16 : పాల్వంచ పట్టణం ఒడ్డుగూడెం లోని శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు అక్టోబర్‌లో జరిగిన ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ పరీక్షలో 89మంది విద్యార్థులు మొదటిస్థాయిలో ఉత్తీర్ణత సాధిం చారు. ఫిబ్రవరి నెలలో జరిగిన రెండో లెవల్ పరీక్షలో 75మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా బుధవారం రిటైర్డ్ ప్రభుత్వ పాఠశాల టీచర్ వెంకటేశ్వర్లు, ప్రైమరీ జోనల్ మాధవి, పీపీటీ జోనల్ జయశ్రీ విద్యార్థు లను అభినందించారు. సర్టిఫికెట్లు, మెడల్స్ అందించారు.

భద్రాద్రి రామయ్యకు ఘనంగా కల్యాణం

భద్రాచలం, ఏప్రిల్ 16: భద్రాచలం సీతారామచంద్ర స్వామి ఆలయంలో అర్చకులు సీతారాముల కల్యాణాన్ని బుధవారం వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన, అరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబ లిహరణం తదితర పూజలు నిర్వహించారు. అనంతరం బేడామండపంలో స్వామివారి ఉత్సవమూర్తులకు కల్యాణం జరిపించారు.

గిన్నీస్‌బుక్ రికార్డులో రమేష్‌కు చోటు

టేకులపల్లి, ఏప్రిల్ 16: మండలంలోని సంపత్‌నగర్ గ్రామానికి చెందిన కుడితేటి రమేష్‌కు గిన్నీస్ బుక్ ఆఫ్ రికా ర్డులో చోటు దక్కింది. బుధవారం రమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. కీబోర్డు వాయిస్తున్న సంగీత కళాకారుల బృందం గంటలో 1046 వీడియోలు అప్లోడ్ చేసి ప్రపంచ రికార్డ్ సాధించారు. సంగీతంలో గిన్నీస్ వరల్డ్ రికార్డ్ సాధించడంతో హైదరాబాద్ హోలెల్ మ్యూజిక్ స్కూల్ నిర్వాహకుల చేతు లమీదుగా మెడల్ అందుకున్నట్లు తెలిపారు. ఈ సంద ర్భంగా రమేష్‌ను పలువురు అభినందించారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

భద్రాచలం, ఏప్రిల్ 16: భద్రాచలం పట్టణంలోని ఏఎంసీ కాలనీలో ప్రజలకు అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అగ్నిమాపకశాఖ ఆధ్వర్యంలో బుధవారం సిబ్బంది అవగాహన కల్పించారు. 20వ తేదీవ రకు ఈ అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అగ్ని మాపక సిబ్బంది తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ కాలనీ వాసులతో పాటు అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

వాహన రాకపోకలకు అంతరాయం

అశ్వారావుపేట టౌన్, ఏప్రిల్ 16: తెలంగాణ సరిహద్దు ప్రాంతమైన నందమూరినగర్ వద్ద భారీగా వాహనాలు నిలి చిపోవడంతో వాహన, ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. బుధవారం తెల్లవారు జామున దమ్మపేట మండలం, ముష్టిబండ వద్ద జాతీయ రహదారిపై ఎదురెదు రుగా వాహనాలు ఢీకొనడంతో గంటల తరబడి రెండు వైపులా భారీగా వాహనాలు నిలిచాయి. ఉదయం పది గంటలు సమయంలో ఆర్టీఏ చెక్‌పోస్టు వద్ద వాహనాలు నిలి చిపోగా నత్తనడకన వాహనాల పత్రాలను తనిఖీరూపంలో నిర్వహిస్తుండగా ఈ ట్రాఫిక్ నిలిచినట్లు తెలుస్తున్నది.

పోషకాహారంపై అవగాహన కలిగి ఉండాలి

టేకులపల్లి, ఏప్రిల్ 16: పోషకాహారంపై అవగాహన కలిగి ఉండాలని సీడీపీవో కె.ఎం.తార అన్నారు. బుధవారం మండలంలోని బొమ్మనపల్లి సెక్టార్ బిల్లుడుతండ జీపీలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ్‌లో భాగంగా సీమం తాలు, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్ర మంలో సూపర్‌వైజర్ యశోదమ్మ, ఏడబ్ల్యూటీఎస్ సరోజ, విజయలక్ష్మి, పద్మ, విజయ, రమణశ్రీ, రోజ, నీల, బద్రి హాజరయ్యారు.

రామకృష్ణకు సన్మానం

మణుగూరు టౌన్, ఏప్రిల్ 16: ఓసీ 2 బేస్ వర్క్‌షాప్‌లో సీనియర్ మెకానికల్ ఫోర్‌మెన్‌గా విదులు నిర్వహించే గాలం రామకృష్ణ స్ఫూర్తిదాయకంగా నిలిచారని ఏరియా టీబీజీకే ఎస్ ఉపాధ్యక్షుడు నాగెల్లి వెంకటేశ్వర్లు తెలిపారు. మణు గూరు ఏరియాలో రామకృష్ణ జూనియర్ టెక్నికల్ ఆఫీసర్‌గా ఎంపిక కావడం హర్షణీయమని అన్నారు. ఈ సందర్భంగా శాలువ కప్పి సత్కరించారు.

బాధితురాలికి ఆర్థిక సాయం

మణుగూరు టౌన్, ఏప్రిల్ 16: మున్సిపాలిటీలోని గాంధీ నగరం ప్రాంతానికి చెందిన కుదురుల సుశీల ఇంటి పైకప్పు నిర్మాణం లేక ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలు సుకున్న మేము సైతం మిత్ర మండలి మేము సైతం మిత్ర మండలి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సుశీల కుటుంబా నికి నగదు అందజేశారు.

వైద్యసేవలను సద్వినియోగం చేసుకోండి

మణుగూరు టౌన్, ఏప్రిల్ 16: ఎన్‌కే హోమియో కేర్, శ్రీవెంకటసాయి హాస్పిటల్, ప్రముఖ హోమియోపతి డాక్టర్ కల్యాణి ఆధ్వర్యంలో వైద్య సేవలను బుధవారం నుంచి ప్రారంభించారు. మూడు రోజుల పాటు పాత్రికేయులకు ఉచిత ఓపీసేవలు అందిస్తున్నామని, ఈ అవకాశాన్ని పాత్రి కేయులు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ్‌పక్షం

పర్ణశాల, ఏప్రిల్ 16: మండలంలోని దుమ్ముగూడెం ఐసీ డీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో దుమ్ముగూడెం సెక్టార్ పరిధి లోని సీతానగరం, కే.లక్ష్మీపురం, చిన్నసల్లబెల్లి, కాశీనగరం అంగన్‌వాడీ కేంద్రాల్లో బుధవారం పోషణపక్షం కార్యక్ర మాన్ని నిర్వహించారు. సుశీల, వీరమణి, విజయకుమారి, భారతి, పార్వతి, గజలక్ష్మీ, నాగమణి పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

ఇల్లెందు రూరల్, ఏప్రిల్ 16: పెండింగ్‌లో ఉన్న వేత నాలు వెంటనే చెలించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కొక్కు సారంగపాణి అన్నారు. బుధవారం మండల పరిధి లోని బొజ్జాయిగూడెం పంచాయతీలో పాఠశాల స్కావెం జర్లు, స్వీపర్, బోర్ మెకానిక్, గ్రీన్ అంబాసిడర్లకు చెల్లించా ల్సిన పెండింగ్ వేతనాలను చెలించాలని కోరుతూ ఎంపీవోకు వినతిపత్రం సమర్పించారు.

మౌలిక వసతులు కల్పించాలి

ఇల్లెందు రూరల్, ఏప్రిల్ 16: మండల పరిధిలోని సీఎ స్‌పీ బస్తి, సుభాష్‌నగర్, ఇందిరానగర్ గ్రామ పంచాయతీల్లో నెలకొన్న సమస్యలపై గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట బుధవారం సీపీఎం జిల్లా నాయకులు ధర్నా నిర్వ హించారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకుడు అబ్దుల్ నభి మాట్లాడుతూ.. పంచాయతీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించకుంటే ప్రజా పోరాటాలకు సిద్ధమ వుతామని హెచ్చరించారు.

ఇసుక సరఫరా చేయాలి

ఇల్లెందు రూరల్, ఏప్రిల్ 16: ఇందిరమ్మ ఇళ్ళకు ప్రభు త్వమే ఇసుక సరఫరా చేయాలని సీపీఎం మండల కార్యదర్శి ఆలేటి కిరణ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని పూబెల్లి పంచాయతీల